CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శంకర కృప

దక్షిణామ్నాయ

శ్రీ శృంగేరి శారదా పీఠము వారి యాజమాన్యమున వెలువడు

ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి	వెల రూ॥ 1-50 సెప్టెంబరు 1988	సంచిక
28	సం॥ చందా రూ॥ 15/- ఆ	1

విభవనామ సంవత్సర శ్రావణ - భాద్రపద (శకాబ్ది ౧౯౧౦)

Sri Vidyabharathi Book Centre, Sringeri

Adi Sankara Jyothi Digvijaya Yatra

CC-O. In Public Domain. Digitized by eGangotri

TWELFTH BIRTH CENTENARY CELEBRATION COMMITTEE

Sri Sringeri Sankara Math, KALADI (Birth place of Adi Sankara)
Pin: 683574, Kerala.

Chief Patron : H. H. JAGADGURU SANKARACHARYA
OF
SRI SRINGERI SARADA PEETHAM

As your are aware. The Nation is celebrating the Twelfth Birth Centenary of Adi Sankara Bhagavadpada this year. The Honourable Prime Minister Sri Rajeev Gandhi inauqurated the celebrations at New Delhi on 21st April, 1988. By the Benign Blessings of Jagadguru Sankaracharyas of Sringeri- Sri Sri Abhinava Vidya Theertha Maha Sannidhanam and Sri Sri Bharathi Theertha Sannidhanam - a committee has been formed to conduct the celebrations year long in a befitting manner In Kaladi, the birth place of Adi Sankara, His Holiness Maha Mandaleswar Ananthasri Vidyananda Giriji Maharaj of Hardwar lighted a Divine Jyothi from tha Holy Shrine of Adi Sankara and handed it over to Sri S. Krishnakumar, Honourable Minister for Information and Broadcasting, representing our Motherland We propose to take this Jyothi reverentially in decorated vehicles from Kaladi to Kedar where Bhagavadpada attained videhamukthi.

The Jyothi, after passing through the Southern States, will be kept for Darsan at Prayag during Maha Kumbhamela in February, 1989 before passing to Kedar. We start this Digvijaya Yatra of the Jyothi in the third week of September, 1988 from Sri Sringeri Sankara Math, Kaladi As disiples of Adi Sankara it is our duty to render all possible help in this matter. This Digvijaya Yatra is a stupendous task and we have to pool all our resources in men and material in making this Yagna a great success.

We solicit your financial assisstance also in this regard. We are sure you will parttake with us to make this divine project for spiritual upliftment, cultural renaissance and National Integration a great success. Detailed programme regarding the Digvijaya Yatra of the Jyothi will be published in News Papers. We look forward to your whole hearted co-operation.

Donations may please be sent favour of The Treasurer,
Sri Sringeri Sankara Math, Kaladi - Pin: 683 574, Kerala

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శంకర కృప

దక్షిణామ్నాయ

శ్రీ శృంగేరీ శారదాపీఠము వారి యాజమాన్యమున వెలువడు

ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపాదకుడు : టి. హరిహరశర్మ

సంపుటి 28	శంకర శృంకర స్సాక్షాత్ వ్యాసో నారాయణో హరిః	సంచిక 1

శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచిత

సౌందర్య లహరి

శ్లో॥ ముఖం బిందుం కృత్వాకుచయుగమ దస్తస్య తదధో
హరార్ధేద్యాయేద్యోహరమహిషితే మన్మథ కలామ్
ననద్యస్సంక్షోభం నయతి వనితా ఇత్యతి లఘు
త్రిలోకీమప్యాను త్రమయతి రవీ-దుస్తన యుగామ్ ॥ 19

తాత్పర్యము : హరుని పట్టవు దేవీ! నీయొక్క మంత్రబీజమైన క్లీం అను అక్షరమునందు బిందువును ముఖాబ్జముగను, క్రింది కకారమునందు బిందు యుగమును స్తనయుగ్మముగను, క్రిందుగా శివుని మేనిలో సగమగు శక్తిని భావించి ధ్యానముసేయు ఉపాసకుడు స్త్రీల ననసేల సూర్యచంద్రాదులు స్తనము లుగా గల త్రిలోకీ స్త్రీస్వరూపమును మాత్రమే పట్టుచున్నాడు.

CC-O. Jagadguru Adyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీ జగద్గురు అభినవ విద్యాతీర్థ మహాస్వామి చరణుల ఉపదేశము

ధ్యానము

ధ్యానమనగా మనస్సును ఏకవస్తుగత మగునట్లు, ఒకే విషయము గురించి ఆలోచించునట్లు, ఏకాగ్రత అలవడునట్లు చేయుటకు ఆవలంబించు పద్ధతి యని చెప్పుకొనవచ్చును. అభ్యాసము వలన ఏకాగ్రచిత్తము వీర్పడిన ఈశ్వరుని యందు మాత్రమే మనస్సు లగ్నమగునట్లు చేయుట సులభము కదా! ఈశ్వరునితోపాటు నిర్వికారమూ, నిర్గుణమూ అయిన ఆత్మను గురించి ఆలోచించుట ప్రారంభించవచ్చును. అప్పుడు నిర్వికల్ప సమాధి స్థితిని చేరుకొనవచ్చును. ధ్యానమనందు ఆది ఉత్తమస్థితి. ఆత్మతత్త్వమును గ్రహించుట కది తగిన స్థితి.

ధ్యానము వలన అటువంటి ఉత్తమ స్థితిని చేరుకోగలిగినప్పటికి, మనస్సుపై సంయమనం కష్టం కావట్టి ధ్యానము చేయుట కూడ కష్టమే. అయితే అభ్యాసము ద్వారా. వైరాగ్యభావన ద్వారా మనస్సును అదుపులోకి తెచ్చుకొనవచ్చును.

అసంశయం మహాబాహో మనోదుర్నిగ్రహం చలం,
అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణ చ గృహ్యతే,

అని శ్రీకృష్ణ భగవానుడు చెప్పెను కదా!

ధ్యానము చేయునప్పుడు కొన్ని యిబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చును. అందులో మొదటిది విక్షేపము. అనగా మనస్సు పరిపరి విధములు ఆలోచించుట. చంచల స్వభావియగుట. విక్షేపము లేకపోయినను ఒక్కొక్కసారి మనస్సు జడ పదార్థము వలె తయారగును. అది కూడ మంచిది కాదు. సుషుప్తావస్థ వలె జడమైనస్థితి కూడ ఉత్తమస్థితిని చేరుటకు దోహదకారి కాదు. సకళయము మానవ సహజమైన యిబ్బంది. మనస్సునందు విక్షేపము లేకస్థితి యుండదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆదోరకమైన సంకోచము పుట్టడము సహజము. అందువలన కోరికలు నశింపవు. ఇది సమాధి స్థితికాదు. ఈ స్థితిలో కూడ జాగ్రత్తగా నుండవలెను. గౌడ పాదులు ఈ విషయమును దృష్టిలో ఉంచుకునే ఇలా చెప్పిరి.

లయే సంబోధయేచ్చిత్తం విక్షిప్తం శమయేత్పునః
సకషాయాం విజానీయాత్ సమప్రాప్తం న బాలయేత్

(మనస్సు జడస్థితిలో నున్నచో దానిని మేల్కొల్పవలెను. చంచలమైనచో శాంత పరచవలెను. కోరికల బీజముతో నిండి యున్నచో ఆ విషయమును స్పష్ట పరచవలెను. సంతులన స్థితియందున్న ఆలాగే కొనసాగించవలెను.)

ధ్యానమునకు కేంద్రమైన విషయముపై మనస్సును మళ్ళి మళ్ళి మరలించుచూ, వైరాగ్య భావనను పెంపుకొనుచూ పోయిన విక్షేపమును అధిగమించగలము. ధ్యానమొక్కటే ప్రధానమైన విషయ మనెడి భావన కూడ నిరంతరము మనవెంట యుండవలెను. ధ్యానకేంద్రమైన ఆకారము కాని, శబ్దము కాని, మన ముందున్నదని, లేదా మనతో నున్నదనెడి భావన ధ్యానము చేయుటకు ఉపయోగపడును.

జాగ్రత్తగా పరిశీలించిన, మనస్సు జడస్థితిని పొందు దశను మనము తేలికగా గమనించగలము. అందువలన జడస్థితిని పొందుచున్నామని గమనించిన వంటనే తద్వ్యతిరేకమైన ప్రయత్నమును చేయవలెను. అటువంటి ప్రయత్నము ద్వారా పూర్వస్థితిని మనము పొందవచ్చును. ఈ ప్రయత్నములో భాగముగా జపమును ఎక్కువగా చేయుట మంచిది. ఒక్కొక్కసారి అట్టి ప్రయత్నమున ఫలితము కనిపించకపోవచ్చు. అటువంటి సమయమందు ధ్యానమును తాత్కాలికముగా నిలిపివేయవలెను. కొంత విరామము తరువాత తిరిగి ప్రారంభింపవలెను కొన్ని సమయములందు మనస్సును ధ్యానమునుపై పు మరలించుట మంచిది కాదు. విరామ మొసగిన తరువాతనే ధ్యానమును ప్రారంభించవలెను. అయితే బద్ధకము, సోమరితనము కారణముగా మనస్సు ధ్యానము చేయకపోతే, ఏదో విధముగా, ఎంత కఠినమైనను ధ్యానమునందు లగ్నమగునట్లు చేయుటకు ప్రయత్నించవలెను. అభ్యాసము చేయవలెను.

CC-O. In Public Domain. Digitized by eGangotri

సగుణోపాసన ముందు ప్రారంభ పద్ధతులు తెలుసుకోవడం చేయుట కూడ అత్యవసరమే. మనస్సుయొక్క చంచల స్వభావమును అరికట్టుటకు జపము తోడ్పడును. ధ్యానమునకు కేంద్రమైన విషయముతో మనస్సు ఐక్యానుసంధాన మేర్పరచు కొనగానే జపము దానంతట అదే తగ్గిపోవును. అందువలన ప్రయత్నపూర్వకముగా జపమును ఆపవలసిన పనిలేదు.

ధ్యానమునందు అనుసరించు పద్ధతులు సాధకుల మనోస్థితిపై ఆధారపడియుండును. వేర్వేరు సాధకులకు వేర్వేరు పద్ధతులు నిర్ణయించబడును. అందరికీ ఒకే పద్ధతి వీలుపడదు. అందువలన సాధారణ నియమావళిగాని సూత్రాలుగాని ఉండవు. అయినా ధ్యానమును ఒక ఆకారము లేదా రూపము కేంద్రముగా చేయు పద్ధతి నొకదానిని వివరించుకొందము. తమ యిష్టదేవత తమ హృదయ కమలముపై ఆసీనమైనట్లు భావించి ధ్యానమును ప్రారంభించవచ్చు. ముందుగా భావించిన రూపము ఆధారముగా ఏకాగ్రతను సాధించుట కష్టమైన, ఆ దైవము యొక్క పటమునో, విగ్రహమునో ముందుగా పెట్టుకుని ధ్యానమును ప్రారంభించవచ్చు. దైవవిగ్రహమును చూచుచూ జపమును చేయవచ్చు. ఆ తరువాత కన్నులు మూసుకుని, యిష్టదేవతా స్వరూపమును చూచుచున్నానని భావించుచూ ధ్యానము చేయవచ్చు. మనస్సు కొంతసేపు ధ్యానమునకు తోడ్పడును. ఆ తదుపరి చంచల స్వభావము ప్రదర్శించును. వెంటనే కన్నులు తెరచి, దేవతా స్వరూపమును చూచుచూ, మరల కన్నులు మూసుకుని ధ్యానించుచూ గడపవలయును. ఈ విధముగా పలుమార్లు ఆచరించిన యిష్టదేవతా స్వరూపము కన్నుల యెదటనున్నట్లే కన్నులు మూసినప్పుడు కూడ ఉండును అప్పుడు పటము లేదా విగ్రహము వంక చూడవలసిన అవసరముండదు. ధ్యానించు అనేక పద్ధతులలో యిది ఒకటి. అందరూ యిదే పద్ధతిని అనుసరించవలెనని లేదు. యోగశాస్త్రమందు పతంజలి.

యథాఽభిమత ధ్యానాద్వా

(తమ అభిరుచి కనుగుణముగా ప్రతి యొక్కరు ధ్యానించవచ్చును) అని చెప్పిరి. సగుణధ్యానం మనస్సుకు ఏకాగ్రత కలుగునట్లు చేయును.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యిష్టదేవతా స్వరూపమును భావనచేసి ధ్యానించుట వలన మనస్సు యొక్క చాంచల్యము తగ్గును. శబ్దముద్వారా ధ్యానించుట మరొక మార్గము. శిష్యుని ధ్యానమార్గమునందు ప్రవేశపెట్టుటకు ముందు అతనికి తగిన పద్ధతిని గురువు నిర్ణయించి, అతనిని ఆ పద్ధతిలో ప్రవేశపెట్టును. (సశేషము)

శ్రీజగద్గురు భారతితీర్థ స్వామి చరణుల ఉపదేశము

ధర్మాచరణము

శాస్త్రములు ధర్మాచరణ గురించి పదే పదే చెప్పుచున్నవి. ధర్మాచరణ ప్రతి వ్యక్తికి తప్పనిసరి అని కూడ చెప్పుచున్నవి. శాస్త్రములు మనలను ఆజ్ఞాపించు పద్ధతిలోనే చెప్పుచున్నవి. విశ్వాసముతో, చిత్తశుద్ధితో, క్రికరణశుద్ధిగా కొంతకాలము ధర్మాచరణ కొనసాగించిన, మనస్సు నందలి కాలుష్యమంతయు తొలగిపోవును. చెడు భావనలు మనస్సు నుండి తొలగిపోయిన, మరల దుర్మార్గపు ఆలోచనలు మనస్సునందు ప్రవేశించని యెడల, అధార్మికమైన ప్రవర్తనకు అవకాశమే ఉండదు. పాపకర్మల నాచరించుటకు మనస్సు అంగీకరించదు. ఒక్కొక్కసారి మానవుడు తనకు తెలియకుండానే జీవహింసకు కారకుడగుచున్నాడు. ఆహారమును వండుకొనునప్పుడు మండుతున్న కట్టెలమీద ఎన్నో సూక్ష్మజీవు లుండవచ్చు. అలాగే నేలను తొక్కునప్పుడు సూక్ష్మాతి సూక్ష్మ జీవులు మరణించవచ్చు. ఈ జీవహింసకు పరిహారము ఆవసరము. ధర్మాచరణ ద్వారా ఆటువంటి పాపకర్మలకు పరిహారమగును.

ధార్మిక విధులను నిర్వహించుటలో సర్వసామాన్యముగా మానవులకు శ్రద్ధ యుండదు. మన సంప్రదాయాలలో ఆచారాలలో మనకు విశ్వాస ముండాలి. శాస్త్రముల ప్రకారము మనము దేవ ఋణమును, పితృఋణమును, ఋషి ఋణమును, దేవతాఋణమును తీర్చవలసి. ద్వాదశ వత్సరములకు పూర్వము శ్రీ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శంకర భగవత్పాదులు ఇదే విషయమును ప్రవచించిరి. మనము ఋణవిముక్తుల మగుటకై ధర్మమును ఎల్లప్పుడూ ఆచరించవలెను. ధర్మమును గురించిన జ్ఞాన మును సంపాదించు కొనవలెను. అయితే శ్రుతులపట్ల, వాటి అధ్యయనము పట్ల ప్రజలలో శ్రద్ధ తగ్గుచున్నది. వాటియందు గంభీరమైన విషయములు నిక్షిప్తమై యున్నవనీ, అవి అర్థమగుట కష్టమనీ చెప్పి తమ నిర్లక్ష్యమును వ్యక్తం చేస్తుం టారు. ఆసలు వేదాధ్యయనము పట్ల శ్రద్ధ ఎందువలన తగ్గుచున్నది? ఆనే విషయమును విశ్లేషణ చేసి, గ్రహించి ఆ తదుపరి ఆ హేతువును తొలగించుటకు ప్రయత్నించవలెను. పిల్లవాడు అన్నము తినని యెడల బ్రతిమలాడి, లేదా భయ పెట్టి తినిపించెదము. అప్పటికి తినని యెడల ఎందువలన తినుటలేదని తల్లి ఆలోచించును. కారణమును తెలిసికొనుటకు ప్రయత్నించును. ఆ కారణమును తొలగించుటకు కూడ ప్రయత్నించును. కడుపునొప్పా, అజీర్ణవ్యాధితో బాధ పడుచున్నాడా అని ఆలోచించి, అందుకు తగిన మందును వేయుటకు ప్రయత్నిం చును. అదే విధముగా మన శాస్త్రములలో, వేదములో శ్రద్ధను పెంచుకొనునట్లు, అధ్యయనమందు ఆసక్తిని పెంచుకొనునట్లు చూడవలెను.

బ్రహ్మసూత్రములకు భాష్యమును రచించిన శ్రీ శంకర భగవత్పాదులకు మానవజాతి యావత్తూ ఋణపడి యున్నది. ధర్మము గురించి, పరబ్రహ్మ మును గురించి వేదములు వివరించుచున్నవి. ఆ తరువాత ఋషులు, ఆచార్య పరంపర ఆ విషయములను మరింత విపులీకరించిరి. అందువలన మనకు నిర్దే శించబడిన ధర్మమును మనము తప్పక ఆచరించవలెను.

ఓం నమః పార్వతీపతయే నమః హరహర మహాదేవ
జానకీకాంతః స్మరణం జయ జయ రామరామ

ప్రస్తావన

ద్వాదశ శత సంవత్సరములకు పూర్వము సనాతన ధర్మముపై జరుగు తున్న దాడికి ప్రతిబంధకముగా శ్రీ శంకర భగవత్పాదులు అవతారమెత్తిరి. ఆసేతు హిమాచలం పర్యటించి, పరస్పర విరుద్ధాలుగా కనిపించే విషయాలను సమన్వయ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పరచి, అద్వైత జ్ఞానాన్ని అందించి, తార్కికమైన వాక్ బలంతో విద్రోహకర శక్తులను ఓడించి దేశంలో ధార్మిక విప్లవాన్ని సాధించారు. జాతీయ జీవన సాక్షాత్కారానికి తోడ్పడిన మహానుభావులు. సమాజాన్ని చైతన్యవంతం చేయటం కోసం, సమాజంలోని భిన్నమతాల, సంప్రదాయాల వెనుక మూలభూతంగా ఉన్న ఏకతను తర్కబద్ధంగా, ఆకర్షవంతంగా, సుందరంగా తెలియజెప్పారు మన సమాజానికి, సనాతన ధర్మానికి మౌలికమైన ప్రాచీన వాఙ్మయానికి ఆయన చేసిన వ్యాఖ్యలు సరళంగానూ, సరసంగానూ, సుస్పష్టంగానూ ఉన్నాయి. ఆయనకు మనమందరమూ ఋణపడి ఉన్నాము. ఆయన ప్రవచించిన విషయాలను నిత్యం మననం చేసుకుంటూ, ఆయన చూపించిన మార్గంలో నడవటమే మనం చేయగలిగిన పని.

శ్రీ శంకర భగవత్పాదుల ద్వాదశ శతజయంతి సందర్భముగా శ్రీ శంకర భగవత్పాద భక్తబృందమువారు శ్రీ శంకర జ్యోతిని భారతదేశమునందన్నిప్రాంతములందు భారతయాత్రగా ఊరేగింపు చేయనున్నారు. గణేశ చతుర్థి నాడు కాలడి నుండి బయలుదేరి, రాబోయే శంకర జయంతి నాటికి కేదారనాథ దత్తాత్రేయ గుహను శ్రీ శంకరజ్యోతి చేరుతుంది. ఆదిశంకరుల అనుయాయులమైన మన మందరమూ వారిని శ్రీ శంకరజ్యోతియందు భావన చేసుకొని మన గ్రామమునకు, పట్టణమునకు వారు విజయము చేయునపుడు అఖండ స్వాగత సత్కారములను సమర్పించుకొనాలి అందులకై మనము చేయగలిగిన యావత్ కృషిని చేయాలి. ఆటుల చేయుట మన భక్తిశ్రద్ధలకు నిదర్శనము.

అక్టోబరు నెలయందు పదవ తేదీ మహాలయామావాస్యనాడు శ్రీ జగద్గురు చంద్రశేఖర భారతి మహాస్వామివారి ఆరాధన శ్రీరామచంద్రుని సరయూనదీ ప్రవేశమును తలపించు శ్రీ జగద్గురువుల దేహత్యాగము. "జగద్గురుపుల వారి వంటి మహాత్ములు తాము లోకాన్ని వదలిపెట్టిన తరువాత కూడ మానవలోకాన్ని సముద్ధరించుచు నుందురు" అని వారి గురించి భారతదేశ ప్రథమ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ చెప్పిన సంగతి చాలా మందికి తెలిసిన విషయమే.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శంకరకృప శ్రీ శంకర భగవాద్ ప్రవిహిత ఆర్ష సంస్కృతిని సేవించగలదు.

శ్రీ శృంగేరి జగద్గురు శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వాములవారి శ్రీ చరణ పద్మములకు, తత్కరకమల సంజాతులైన శ్రీ శృంగేరి జగద్గురు శ్రీ భారతీతీర్థస్వామి వారి శ్రీచరణ పద్మములకు ప్రణామించి ఈ సంచికను పాఠక లోకమున కందించుచున్నాము.

-సంపాదకుడు

శ్రీ శంకర గురు పరబ్రహ్మణే నమః

శంకర విజయ ధ్వజము

బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నశర్మ గారు

త్రయోదశ పర్వము - కృతి పర్వము

పూర్వార్ధము

(గత సంచిక తరువాయి)

జగద్గురుఁ డేకతమున సురేశ్వరాచార్యుఁజూచి పద్మపాద ప్రణీతమైన గ్రంథము మత్పూర్వ భాష్యమునకుఁ టీకయే కాని, వార్తికముగా నుండునను. అందు బంచపాది యను ప్రథమ భాగము మాత్రము నీయుపనిషద్భాష్యముతో బాటుగ నావంద్ర తారార్కముగా సుస్థిరయందు స్థిరముగ వెలయుతమని శాప వ్యవస్థఁజేసి యా సురేశ్వర భారతిని సమాధానపఱిచెను తరువాత హస్తామలకా నంద గిరులచేఁ గొన్ని యద్వైతమత నిబంధన గ్రంథముల నిర్మింపించెను.

సర్వజ్ఞ సురేశ్వరుఁడు పద్మపాదుఁడు సేతుయాత్ర కరుగుచు మార్గ మధ్యమునఁ గావేరీ సరిత్తీరమున నున్న తన మేనమామ యింటికి భిక్షార్థముగా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నేగెను అతఁడు భిక్షువైన తన మేరల్దని భిక్షావరణముచే నెంతయు సంతుష్టాంత రంగుం గావించెను. మఱి పద్మపాదాచార్యుని శిష్యునిచేత నున్న యొక పుస్తక మును గని యిది యేమి పొత్తకమని యడిగెను. ఈ యది శారీరక మీమాంసా శాస్త్రమునకు శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య స్వాములవారు రచియించిన భాష్య మునకు నా రచించిన టీకయని సనందనుండు మందలించెను. అతఁడు చూడ వేఁడ దానిం దనచేతనే యాతని కందిచ్చెను. అతఁడుం దాని నామూలాగ్రముగ సావధానముగం జదివి, యందుం గురుశిష్యుల యసాధారణ యోగ్యతాతిశయం బున కెంతేని సంతోష విస్మయంబుం బొందె. కాని ఆగ్రంథము స్వమతఖండ నంబుగం బ్రత్యక్ష విరుద్ధంబుగం దోఁచుట చేత దానిని దగ్ధము సేయవలయు నని తలంచెను అటు పిమ్మటం బద్మపదుఁడు దైవప్రేరితుఁడై, మాతులునిం జూచి, నేను శీఘ్రముగా సేతుయాత్ర కరుగఁ గదఁగినాఁడను. నీవు పదిలముగాఁ గాపాడఁ గలవేని నాయొక్క యీ పొత్తముల మొత్తము నీయింట నుంచుట కెంచినాను. ఇది నాకుఁ బ్రాణసమానము. మఱి తదధికము అని యుల్లసిల్లఁ బలికి వల్లె యనిపించుకొని, యాత్మగ్రంథ కోశమంతయు సన్నమయే తరమైన కోశ చతుష్టయంబుఁ బలె నతని కప్పనసేసి తెప్పనఁ బయనమాయెను. ఆ యెడ రాఁగల బెడదకు గుఱుతుగ నెదురుగ నొకఁడొక తుమ్ముఁదుమ్మెసఁ. ఆ పద్మ పాదునికే చెదమ బొమయు నెడమకన్ను, నెడమ బుజము నెడమ తొడయు నదరె నెను. మఱి యెన్నేనియు దుశ్శకునము బాయెను. ఆయతి యన్నియు నెఱిఁగిన వాఁడయ్యును "బుద్ధికర్మానుసారిణి"యని యుండుటచేతను, స్వభావధీరుఁడగుట చేతను, అతిసాహసికుఁడగుట చేతను, అపశకునములకు నోడక, పట్టినపట్టు వీడక, కతిపయశిష్య వర్గముతోడఁ గూడ బయలు వెడలె. అంత నక్కష్టాత్ముఁడు తన యొక్క యభీష్టము తనయంతందాన యప్రయత్నంబుగ సంభవించెగాయని యెంతయుననఁగ, దానిని దనమనికి తోడఁగూడ దగులఁ బెట్టెను. కటా! ఒరుమేలోరువలేని హీనులు వారికి హానిఁ గోరుచుఁ దొడిఁబడి దానికి చేయుటకై తమ ముప్పునకైన నొప్పుకొని పడరాని పాట్లుపడి, మానసికికొడిఁ గట్టి యిందు నందు నెందును బొడిగుందు బొందుమరుగద? ఛీ! ఛీ! ఛీ! అట్టి పాపిష్టులఁ దలఁప వలసినట్లు తటస్థించిన, నేమిసేయవలయు? కృష్ణ కృష్ణ యని భగవన్నామ

CC-O. In Public Domain. Digitized by eGangotri

స్మరణము సేయవలయు. ఆయక్కివుఁడు దనయెక్క యిక్కడైవ పశమున దగ్గమయ్యె నయ్యయ్యో యని మిక్కుటముగ వెక్కి వెక్కి యేడ్చెను. మఱి తనయిల్లు కాలిపోయినం బోయెఁగాక, కరమ్ము నమ్మికచేఁ దనయింట నిల్లడ పెట్టఁబడిన దుర్లభ కృత్రికోళ మంతయు నాకస్మికముగ భస్మీభూత మాయెనే, తన జామాత కేమని చెప్పవచ్చునని వాక్రుచ్చుచు వాపోవుచు, హాహా యని తానేమియు నెఱుఁగని వానివలె నెత్తిపై బోరపై మొత్తుకొనియెను. ఆహా!

"కం. పరుల ధనమునకు విద్యా। పరిణతికిం దేజమునకు
బలమునకు మనం
బెరియఁగ నసహ్యపడున। న్నరుఁడు తెవులు లేని
వేదనం బడునధిపా."

అను నీ భారతోక్తి ప్రకృత నిజగృహవాహకుఁడైన నిర్భాగ్యుని యెడ లక్ష్యసమన్విత మగుచున్నది గాదా? పద్మపాదాచార్యుండు సేతుయాత్ర సేసి, తామ్రగంధకోళ మిల్లడయంచిన యా యూరికిఁ జేరుచోఁ జేరువ దారిని మును సందుడి బయలుదేఱునప్పు డుప్పలిల్లిన దుర్ముకునము లెల్లఁదోఁచె. అపు డతఁడు తొల్లిటి వలెఁగాక. కడుపులోఁ జేవెట్టి కలయఁబెట్టి నట్టేదోయొక యేడ రాని కలఁకపుట్టి నెట్టనఁదన ప్రాణపదమైన పౌత్రముల కట్ట యేమయ్యెనో యని యయ్యెడ నెమక నయ్యిల్లేకనఁబడదయ్యె. ఎట్టకేల కతఁడతని నెట్టుతో కనిపట్టి నాపుస్తక కోశముగతి యేమాయెనని యాతురుఁడై యడిగెను. అంత నాతఁడు పద్మపాదునిఁ జూచి యేడ్చుచు, నీపాడు పౌత్రముల కట్ట యెట్టిదెట్టిదో, యెవ్వరి శాపాగ్నిచేఁ గాలెనో, కొలఁది గట్టెగనై తుట్టతుదకు నాయింటం బూడిగఁజేసెను. తానటు గాకున్నే? ఇఁక నేమనుకొన్న నేమున్నది? నీవలన నాకు నిలువనీడ లేక పెఱవారల పంచలఁజేరి కాలముఁ గడపుకొనవలసినటులు తటస్థించినది, అని వచించెను. అంతటం బద్మపాదుఁడు తన యోగదృష్టిచే సచట జరిగిన వృత్తాంత మంతయు నెఱింగి, "ఎవ్వరి శాపాగ్నిచేఁ గాలెనో" యను పలుకు వలన సురేశ్వరశాపము జ్ఞప్తికి రాఁగా. నాదగ్గారుని నేమియు ననక, "ఒరుతిఁ జెడఁ గోరువారను జెఱుచువారును వార చెడుదురు" అని మౌన మూనెను. కాని, తన

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యన్నిక్కతుల విషయ మటుండ, సమధిక ప్రయత్నముతో, స్వకృతమైన సూత్ర భాష్యటిక భస్మీకృత మగుటం దలంచుకొని, మత్యధికముగ నత్యంత దుఃఖముం బొందెను. నెంజెలి యఱ మటియుం దీర్థయాత్రకుం దొరకొనియెను.

ఇది, శ్రీ శంకర విజయధ్వజంబను గద్యప్రబంధంబునందుం

ద్రయోదశం బగుకృతి పర్వంబునం బూర్వభాగము.

(స శే ష ము)

శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచిత

వివేక చూడామణి

శ్రీ జగద్గురు చంద్రశేఖర భారతీ మహాస్వామి విరచిత వ్యాఖ్యా సమేతము

ఆంధ్రీకరణము : డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడు

వేదాంత శిరోమణి, విద్వాన్, ఎం.ఏ. (సంస్కృత, ఆంగ్ల, హిందీ)
పి.హెచ్.డి., ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృత శాఖాధ్యక్షుడు,
సంస్కృత అకాడమీ దర్శకులు

[గత సంచిక తరువాయి]

న సాక్షిణం సాక్ష్యధర్మాః సంస్పృశన్తి (కదాచన) విలక్షణమ్,
అవికార ముదాసినం గృహధర్మాః ప్రదీపవత్,
దేహేన్ద్రియ మనోధర్మా నైవాత్మానం స్పృశన్త్యహో 507

గృహధర్మాః = గృహము యొక్క ధర్మములు, ప్రదీపవత్ = దీపమును వలె, సాక్ష్యధర్మాః = సాక్షి ధర్మములు కానివి, (కదాచన = ఎన్నడును), విలక్షణం = దృశ్యములకంటె భిన్నమైన స్వభావము గల, సాక్షిణం = సాక్షియైన ఆత్మను, న సంస్పృశన్తి = స్పృశింపవు. దేహేన్ద్రియ మనోధర్మాః = దేహేన్ద్రియ మనస్సుల ధర్మములు, అవికారం = వికార రహితమును, ఉదా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సీనం = ఉదాసీనమును అగు, ఆత్మానం = ఆత్మనునై, వస్పృశన్తి = స్పృశింపవు. అహో = ఆశ్చర్యము.

గృహమయొక్క ధర్మములు, గృహమును ప్రకాశింపజేయు దీపమును ఏ విధముగ స్పృశింపవో, అట్లే సాక్షి ధర్మములు కాని, దృశ్యములైన బుద్ధీంద్రియ శరీర ధర్మములు విలక్షణం = దృగ్రూపుడును, స్వయంప్రకాశుడును, అవికారియు, ఉదాసీనుడును అగు సాక్షిని ఎన్నడును స్పృశింపవు. దేహేంద్రియ మనోధర్మములు అవికారియు, ఉదాసీనమును అగు ఆత్మను ఏ మాత్రమును స్పృశింపవు- అని దీప దృష్టాన్తముతో చెప్పుటచే "పుణ్యాని పాపాని" (505) ఇత్యాది శ్లోకార్థము వివరింపబడినది.

అవ. మూడు దృష్టాంతములతో ఆత్మ అసంగమను విషయమును ప్రతిపాదించు చున్నాడు.

రవేర్యథా కర్మణి సాక్షి భావో
వహ్నేర్యథా వాయసి దాహకత్వమ్
రజ్జో ర్యథాఽఽరోపిత వస్తుసంగః
తథైవ కూటస్థ చిదాత్మనో మే 508

కర్మణి = కర్మయందు, రవేః = సూర్యునకు, సాక్షిభావః = సాక్షిత్వము, యథా = ఎట్లో, అయసి = ఇనుమునైనున్న, వహ్నేః = అగ్నికి, దాహకత్వం = దాహకత్వము, యథా = ఎట్లో, రజ్జోః = రజ్జువుకు, ఆరోపితవస్తుసంగః = ఆరోపితమగు వస్తువుతో సంగము, యథా = ఎట్లో, కూటస్థ చిదాత్మనః = కూటస్థమగు చిదాత్మనైన, మే = నాకును, తథైవ = అట్లే.

ఏ కర్మలతోడను సంగములేని సూర్యుడు, "కర్మసాక్షి" "జగచ్చక్షువు" (జగత్తునకు నేత్రము) అను లోకప్రసిద్ధి ననుసరించి, ఏ విధముగ సకల ప్రాణుల కర్మలకు, సాక్షిగ నుండునో, కూటస్థ చిదాత్మనః = వికారశూన్య చిద్రూపుడనైన నకల కర్మసంగ విహీనుడనైన నాకు గూడ సాక్షిత్వము. (నేను గూడ సాక్షిగా ఉన్నాను). 'ఇనుము కాల్చబడినదైనచో ఏ విధమున నగ్నికి గల దాహ

Sri Vidyabharathi Digital Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కత్వము ఇనుమునకు ఆరోపింపబడుచున్నది. అట్లే బుద్ధ్యాదులకుగల కర్తృత్వము నాపై ఆరోపింపబడుచున్నది. కల్పితము లగు సర్పము, దండము, జలధార మొదలగు వాటితో తాదాత్మ్య సంబంధము రజ్జువునకు గల్పింప బడుచున్నది. అట్లే నిర్వికార చిద్రూపుడనగు నాకు దేహాది సంబంధము కల్పింపబడుచున్నది. మూడు దృష్టాంతములును (రవి, ఇనుము, రజ్జుసర్ప) వాస్తవమున అసంగమునకే.

కర్తాపి వా కారయితాపి నాహమ్
భోక్తాపి వా భోజయితాపి నాహమ్
ద్రష్టాపి నా దర్శయితాపి నాహమ్
సోఽహం స్వయంజ్యోతి రనీదృగాత్మా 508

అహం = నేను, కర్తాపి = చేయువాడను. కారయితాపి = చేయించువాడను కూడ, న = కాను. అహం = నేను, భోక్తాపి = అనుభవించువాడను, భోజయితాపివా = అనుభవింప జేయువాడను కూడ, న = కాను, అహం = నేను, ద్రష్టాపి = చూచెడువాడను, దర్శయితాపి వా = చూపించువాడను కూడ, న = కాను. సః అహం = అట్టి నేను, అనీదృగాత్మా = అట్టి స్వభావము కలవాడను కాని, స్వయంజ్యోతి = స్వయంప్రకాశ స్వరూపుడను.

"విజ్ఞానం యజ్ఞం తనుతే"- జీవుడు యజ్ఞమును అనగా సంకల్పమును చేయుచున్నాడు. "ఏష హ్యేవ సాధు కర్మ కారయతి" ఈశ్వరుడే సత్కర్మ చేయించును. అనుశ్రుతులచే బుద్ధ్యవహితమగు ఆత్మకు (జీవునకు) కర్తృత్వము, మాయోపహితమగు ఆత్మకు (ఈశ్వరునకు) కారయితృత్వము తెలియుచున్నది. భోక్తృత్వం భోజయితృత్వములు కూడ ఈ జీవేశ్వరులకే సంజనించినవి. ద్రష్టృత్వ మనునది కూడ దృశ్యసాపేక్షము గాన, అనగా దృశ్యము లేనిదే ద్రష్ట అనువాడు ఉండడు గాన, అద్వితీయాత్మయందు ద్రష్టృత్వము కూడ కల్పితమే; వాస్తవమున ద్రష్టృత్వము లేదు. చక్షురాదులను ప్రేరేపించుట అనునది కూడ, అనగా దర్శయితృత్వము కూడ, వ్యవహారావస్థలోనే ఉన్నది. కాని వాస్తవమునలేదు. అందుచే నేను దర్శయితను గూడ కాను. సోఽహం = అట్టి ఈ నేను, అనీదృక్ = అట్టివాడు కాని (అనగా కర్తృత్వాది సకలధర్మ

CC-0. In Public Domain. Digitized by eGangotri

రహితుడైన); "సాక్షి చేతాకేవలో నిర్గుణశ్చ" ఇత్యాది ఆత్మానాత్మ రూపమైనది; చైతన్య స్వరూపము; అద్వితీయము, గుణరహితము అని శ్రుతి చెప్పుచున్నది. స్వయంజ్యోతిః = ఇతర వస్తువులపై ఆధారపడని స్ఫురణము కల, ఆత్మా = ఆత్మను.

చలత్యు పాధ్రతి బిమ్బతాల్యా
మూపాధికం మూఢధియో నయన్తి,
స్వబిమ్బ భూతం రవి వద్విలక్షణం
కర్తాస్మి భోక్తాస్మి హతోఽస్మి హేతి. 510

ఉపాధ్రా = ఉపాధి భూతమగు బుద్ధ్యాదికము (రవిపక్షమున జలాదికము) చలతి సతి = చలించుచుండగా, మూఢధియః = మూఢబుద్ధులు, ఔపాధికం = ఉపాధి కల్పితమైన, ప్రతిబిమ్బతాల్యం = ప్రతిబింబము యొక్క చంచలత్వమును (సూర్యప్రతిబింబము, ఆత్మప్రతిబింబము కూడ గ్రహింపవలెను), రవివత్ = బింబ సూర్యుడువలె, విలక్షణం = క్రియాహీనమైన, బిమ్బభూతం = బింబమైన ఆత్మను, కర్తా అస్మి = నేను కర్తగా ఉన్నాను, భోక్తా అస్మి = నేను భోక్తగా ఉన్నాను. హతః అస్మి = నేను చంపబడినాను, హా = అయ్యో' ఇతి = ఈ విధముగ తలంచుచు, నయన్తి = పొందించుచున్నారు.

('ప్రతిబింబతాల్యమును ఆత్మను పొందించుచున్నారు' అనగా ప్రతిబింబతాల్యమును ఆత్మపై ఆరోపించుచున్నారు అని యర్థము.)

భ్రాంతిచే మూఢమైన బుద్ధిగలవారు ఉపాధియైన జలము కదలినపుడు దాని యందలి సూర్యబింబము కూడ కదలుట చూచి ఆ కదలికను, వాస్తవమున ఎట్టి క్రియయులేని బింబభూతమగు రవియందు ఆరోపించుచుందురు. అట్లే బుద్ధ్యాద్యుపాధుల చలనముచే రాత్రత్రితిబింబిత జీవాత్మకూడ చలింపగా, ఆ చలనమును నిష్క్రియము, బింబభూతము అగు ఆత్మయందు ఆరోపించి, బుద్ధితాదాత్మ్యాధ్యాసముచే నేనే కర్తను, నేనే భోక్తను అనియు, స్థూలదేహ తాదాత్మ్యాధ్యాసముచే అయ్యో నేను చంపబడితిననియు అనుకొనుచుందురు. కావునే "ధ్యాయతీవ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లెలాయతీవ", అత్మధ్యానము చేయుచున్నదా అన్నట్లున్నది, కదలుచున్నదా అన్నట్లున్నది అని చెప్పుచున్నది. వాస్తవమున ప్రతిబింబమునందు కూడ ఉపాధి ధర్మములు ప్రాంతికసిద్ధములే అందువే బింబమునందు సుతరాం ఉండజాలవు. అయినను మూఢాత్ములు ఆరోపించుచున్నారు. కావున శ్రుతి, యుక్త్యనుభవము లచే సిద్ధమగు నిర్గుణత్వమునకు విరోధమేమియును లేదు. (సశేషము)

శ్రీ శివాయ గురవే నమః

అద్వైత వేదాన్త శిరోమణి, మీమాంసా విశారద

బ్రహ్మశ్రీ మల్లావరుల వెంకటసుబ్బరామశాస్త్రి, వరంగల్లు

ముండకోపనిషద్వివరణము

[గత సంచిక తరువాయి]

మంత్రమ = అగ్నిర్మూర్ధా, చక్షుషీ చంద్రసూర్యౌ, దిశఃశ్రోత్రే వాగ్వి వృతాశ్చవేదాః। వాయుఃప్రాణో హృదయం విశ్వమస్య పద్భ్యాం పృథివి, హ్యేష సర్వభూతాంతరాత్మా. ॥౪॥

ప్ర॥ అ॥ అస్య = (యస్య) = ఏ అక్షరపరబ్రహ్మమునకు, అగ్నిః = ద్యులోకము, ("అసౌవావ లోకోగౌతమాగ్నిః" అను శ్రుతినిబట్టి, అగ్నిశబ్దము నకు, ద్యులోకమర్థము), మూర్ధా = తలయో, యస్య = ఏ అక్షర పరబ్రహ్మము నకు, చంద్రసూర్యౌ = చంద్రుడు, సూర్యుడును, చక్షుషీ = నేత్రములో, యస్య = ఏ అక్షర పరబ్రహ్మమునకు, దిశః = దిక్కులు, శ్రోత్రే = చెవులో (శ్రోత్రములో).

యస్య = ఏ అక్షర పరబ్రహ్మమునకు, వేదాః = వేదములు, వాగ్వి వృతాః = నోటిమాటలో, యస్య = ఏ అక్షర పరబ్రహ్మమునకు, వాయుః = ప్రసిద్ధమయిన వాయువు, ప్రాణః = ప్రాణమో, యస్య = ఏ అక్షరపరబ్రహ్మ

CC-O. In Public Domain. Digitized by eGangotri

మునకు, విశ్వం = సమస్త ప్రపంచము. హృదయం = అంతఃకరణమో, యస్య = ఏ అక్షరపరబ్రహ్మము యొక్క, పద్భ్యాం = పాదముల వలన, పృథివీ = పృథివీ భూతము పుట్టినదో, ఏషః = ఈదేవుడు, (విరాట్పురుషుడు) సర్వభూతాంతరాత్మా = సకల భూతములకు అంతరాత్మ (అంతర్యామి) = విరణ్యుడు = సృష్టికి మొట్టమొదట పుట్టినవాడు, ప్రాణాబ్దివాచ్యుడగు హిరణ్యగర్భుడు. అహిరణ్యగర్భుని నుండి, బ్రహ్మాండము లోపల విరాట్టు పుట్టెను. ఇందునికి, అక్షర పురుషునకు మధ్య, ఒక తత్త్వము, అనగా హిరణ్యగర్భుడనువాడు, వ్యవధానమున్నది,- అయినను ఆ విరాట్టుకూడ ఈ అక్షరపురుషుని వలన పుట్టినవాడే యనియు, అక్షర పరబ్రహ్మమయుడే యనియును ఈ మంత్రము చెప్పుచున్నది.

ఈ మంత్రముయొక్క ఉత్తరార్ధమునందు "విశ్వమస్య" అని, అస్య అను పదమున్నది. దీని తరువాత అయిదవ మంత్రమునందలి "సమిధోయస్య సూర్యః॥ అనువాక్యగతమయిన ॥యస్య॥ అను పదమునుబట్టి, దీనినిహార ॥యస్య॥ అధిషష్ఠంత యచ్ఛబ్దముగా మార్చుకొనవలెను. అందువలననే అట్లు మార్చి నేను ప్రతి పదార్థమును వ్రాసితిని. ఇట్టి శంకర భాష్యము నందు గూడ కలదు. ఇచట ॥హృదయం విశ్వం॥ అని చెప్పుటచే, ప్రపంచమంతయు మనోమయమని స్పష్టమగుచున్నది. కనుకనే సుషుప్తిలో ప్రపంచము మనస్సునందే లీనమగుచున్నది. జాగ్రదవస్థలో కూడ, అగ్నినుండి మిణుగురులు బయలుదేరినట్లు, మనస్సునుండియె బయలుదేరుట వలన, సర్వ ప్రపంచమును మనోమయమని స్పష్టమగుచున్నది.

కనుక ఈ మంత్రము అక్ష పురుషునియొక్క విరాట్స్వరూపమును చెప్పుచున్నది. ఇందలి అగ్నిశబ్దమునకుద్యులోకమని యర్థము ॥అసౌవావలోకో గౌతమాగ్నిః! అను ప్రతి యిందుకు ప్రమాణము. కాన అక్షర పురుషునకు ద్యులోకము శిరస్సు. సూర్యచంద్రులు నేత్రములు. దిక్కులు కర్ణరంధ్రములు. అతని నోటి మాటలు వేదములు. వాయువు ప్రాణము. నిఖిల ప్రపంచము అతని హృదయము. భూమి పాదము. అనగా పాదస్థానీయము. ఇట్లు స్థూల పంచభూత శరీరుడగు విరాట్ పురుషుడు, పంచభూతముల కంతరాత్మ. అనగాత్రైలోక్యమే అతనికి శరీరమని యర్థము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇట్లు నిఖిల ప్రపంచము శరీరమును ఉపాధిగాగల అక్షర బ్రహ్మము, సమస్త ప్రాణివర్గమునకు అంతరాత్మగ నున్నది.

ఇట్లి ఇతని విరాట్ స్వరూపము, విష్ణుసహస్రనామ స్తోత్రమునందలి, ప్రార్థన శ్లోకమునందు గూడ వివరింపబడినదని వ్రాయుచు ఆచార్యులు ఆ శ్లోకమును ఉదాహరించిరి. కాని నా యెద్దనున్న విష్ణుసహస్రనామ స్తోత్రమునందు ధ్యాన శ్లోకము ఇట్లు లేదు. (వారు దాహరించిన విధముగలేదు) అందు అంగన్యాస కరన్యాసములను వ్రాసి అనంతరం "అథధ్యాన" అని మొదలిడి, "శాంతాకారంభుజగశయనం" అను శ్లోకము వ్రాయబడియున్నది.

అయితే ధ్యానశ్లోకము వేరు, ప్రార్థనాశ్లోకము వేరేమో! అదీ నాకు సందేహముగనే యున్నది, ఏమయినను ప్రతిపక్షులు ప్రార్థన శ్లోకమిట్లున్నదని వ్రాయుచున్నందున, నేను దానిని కాదనలేను. కాని అందలియొక విశేషమును మాత్రము పాఠకుల కందింతును. ముందు ఆ శ్లోకమును వ్రాయుదును.

శ్లో॥ భూఃపాదౌ, యస్యనాభిర్వియ, దసు, రనిల, శ్చంద్రసూర్యౌచ, నేత్రే
కర్ణావాశా, శ్శిరోద్యౌ, ముఖమవిదహనో, యస్యవాస్తెయ మబ్ధిః।
అన్తస్థం యస్య విశ్వం, సురనరఖగగోభోగి గంధర్వదైత్యైః।
చిత్రం రంరమ్యతే,తం, త్రిభువన వపుషం, విష్ణుమీశం నమామి॥.

అని వారు దాహరించిన ప్రార్థన శ్లోము। ఇందు ఇంచుమించుగ ఈ మంత్రమునందు చెప్పబడినట్లుగనే విరాట్ స్వరూపము వర్ణించబడినది.

కాని యిందొక విశేషముకలదు. ఆడేపన! ఇందలి తురీయపాదమునందు మాత్రము "త్రిభువనవపుషం విష్ణుమీశం నమామి" అని కలదు. ఇచ్చట "విష్ణుమీశం" అను పదమునకు, విష్ణు స్వరూపుడగు ఈశ్వరుడని యర్థమా? లేక ఈశ్వర స్వరూపుడయిన విష్ణువని యర్థమా? "శంభుర్మీశః పశుపతిః" అను నిఘంటువు, ఈశశబ్దమునకు శివుడను అర్థమును చెప్పుచున్నది కదా! ఈ యది సుప్రసిద్ధమే కదా! పదములకు సుప్రసిద్ధమయిన అర్థమును చెప్పవలెనని కదా వారి పట్టుదల. కనుక ఇచ్చట ఈశ శబ్దమునకు శివుడను అర్థము చెప్పక తప్పదు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కదా! కనుక ఎలా ఆచట అర్థము? ఎట్లు చెప్పినను వారి సిద్ధాంతమునకు భంగము వాటిల్లును. వారు శ్వేతాశ్వతరోపనిషత్తునందు, "క్షరం ప్రధానం అమృతాక్షరం హరః" అనుమంత్రమునందున్న, "హరః" అను శబ్దము, ఈశ్వరుడను అర్థమునందు ప్రసిద్ధమై నైఘంటుకమైయున్నను, "జీవుడు" అని వ్యాఖ్యానించిరి ఇపుడిందున్న ఈశ శబ్దము కూడ హరశబ్దముతో, సమానార్థకమే కదా! దీనికి జీవుడను అర్థమును చెప్పెదరా? లేక దేవుడను అర్థమును చెప్పెదరా? ఎటులయినను చిక్కు తటస్థించును. ఈశ శబ్దమునకు జీవుడనియు, విష్ణు శబ్దమునకు దేవుడనియను అర్థము చెప్పుచో, "విష్ణు మీశం" అను సామానాధికరణ్యమువలన ఆయిరువురకు అభేదము సిద్ధించును కాన అద్వైతము సిద్ధించును. లేక "ఈశః" అనగా ఈపుడు దేవుడే అనుచో అపుడును సామానాధికరణ్యము వలన, దేవులయిన ఆయిరువురకు (శివకేశవులకు) అభేదమే సిద్ధించును కాన, ఆదియను వారి సిద్ధాంతమునకు భంగమే. (సశేషము)

శ్రీ గురుభ్యోనమః

మనమూ - మన మతమూ

బ్రహ్మశ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావుగారు

రెండవ అధ్యాయము

(గత సంచిక తరువాయి)

ఈశ్వర మాయ జగన్మయమైనది. ఈశ్వరలీల చిత్రమైనది. ఈశ్వరుడే స్వయంగా శుద్ధ స్వరూపంలో ప్రత్యేక జీవుని యందుండి గురుకార్యము నిర్వహిస్తున్నాడు. మాయనుండి రక్షింపబడటానికి ఈశ్వర లేఖోపకాసము జీవుని యందు ఆలోకితం అయింది. అనాదిగా మాయామయమైన విషయములోపాటు గురుకార్యం కూడా వచ్చింది. జ్ఞానము ప్రకాశింపని సమయము లేనేలేదు.

CC-O. Vidyabharati Research Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

"స పూర్వేషామపి గురుః కాలేనానవచ్ఛేదాత్" అనగా అతడు పూర్వపు గురువులకు కూడ గురువు. అతడు కాలము వలన బాధింపబడడు. కాలగతిలో సమస్తమూ నశిస్తుంటిగాని - గురు కార్యక్రమం మాత్రం నిరంతరం అవిచ్ఛిన్నంగా జరుగుకూనే ఉంటుంది.

గురువులకు గూడ గురువన్న మాటను వివరింపవలసి ఉన్నది. ఈశ్వర తత్వసిద్ధి కారణంగా గురువులలో వాస్తవికమైన గురుత్వ మున్నది.

క్లేశము కర్మ - ఇంకా సంస్కారాశయములతో అలిప్తమయి తన గురువు వలన తాను తన అంతఃకరణమునందు తాదాత్మ్య స్థాపితము చేసుకొన్నచో పురుష విశేష గురువు ద్వారా జీవుని శరీరమునుండి జీవత్వము విలీనమై గురు కార్యమును సంపాదించుట సాధ్య మగును. ఎవని యొక్క అంతఃప్రకాశము మరుగు పడిపోయిందో అతడు ఇతర జీవుల కల్యాణమునకు సహాయము చేయ లేడు. యోగదర్శన సంభావనలో - ఈ విధంగా ఈశ్వరతత్వ, గురుతత్వ ఆత్మ తత్వముల అభిన్నత సూచింపబడింది. దాన్ని సంగ్రహించి శ్లోకరూపంలో చెప్పవచ్చు.

ఈశ్వరో గురురాత్మేతి మూర్తి భేద విభాగినే
వ్యోమవద్వ్యాప్త దేహాయ దక్షిణామూర్తయే నమః ॥

ఈశ్వరుడు, గురువు ఆత్మ - ఈ మూడున్నూ ఒకే మూర్తికి మూడు భిన్న రూపాలు. ఆకాశమువలె వ్యాపించి యున్నవి. అట్టి దక్షిణామూర్తికి నమస్కారాలు.

స్వామి నారాయణతీర్థజీ మహారాజ్ పంగభాషలో రచించిన భజనగీత మొక్కటి ఈ సందర్భములో ఉదహరింప తగినది. ఆ భజన గీతానికి భావానువాదం :-

"ఓసి మానసమా! నీవేమి గ్రహించావు? గురు ధనాన్ని ఒక వస్తువనుకున్నావా? అయస్కాంతపు ప్రపంచంలో ఎన్నడూ లభించదు. ఎందుచేత

CC-O. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri
Sri Adyabharathi Book Centre, Singapore

CC-O. In Public Domain. Digitized by eGangotri

నంటే అది ఈశ్వర స్వరూపమే. జగత్తులో ఏ వస్తువైనా జగత్తును సృష్టించిన ఈశ్వరునితో సమానమౌతుందా? దయామయుడైన గురువే ఈశ్వర రూపం. వేరు కాదు. ప్రపంచంలో ఉన్న వస్తువులన్నీ అనుబంధ సంబంధములన్నీ స్వార్థ మోహాల పైన ఆధారపడి ఉన్నాయి. గురు శిష్య సంబంధము మాత్రము శిష్యునికి కల్యాణము సమకూర్చుట మీదనే ఆధారపడి ఉంది. శిష్యునికి వాత్సల్యంతో కల్యాణము సమకూర్చే గురువే గురువు."

కాబట్టి గురుధనాన్ని అమూల్యరత్నంగా చెప్పుట సముచితమే. సంసార మొక సముద్రమైతే గురువు దానియందున్న అమూల్యరత్నం. గురుచరణ సేవ, పూజ, ధ్యానముల వలన జ్ఞానాన్ని పొందవచ్చు - మృత్యుభయాన్ని తొలగించుకోవచ్చు. గురువు బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమష్టి రూపం. గురుశక్తి ప్రత్యేక మనుష్యులందు సహస్రారమున విరాజమాన మవుతుంది. అర్థాత్తు ఆశక్తి గురుతత్వానికి అభేదమే.

పాతంజల యోగదర్శనంలో గురుతత్వాన్ని గురించి చెప్పినదాన్ని తెలుసుకోవడం కూడా మన సనాతన ధర్మంలో గురువునకున్న ప్రాముఖ్యం గ్రహించడానికోసమే.

గురు శబ్దానికి పండితులు చెప్పుతున్న వ్యుత్పత్తి గమనించవలసి ఉన్నది. 'గు' అనగా అజ్ఞానాంధకారము. 'రు' అనగా జ్ఞానాలోకము. మొత్తము మీద 'గురు' అనగా జ్ఞానదానం చేత అజ్ఞానాన్ని నాశనము చేసేవని అర్థము ప్రాప్తిస్తున్నది. కాబట్టి గురువు ఈశ్వరీయమైన శక్తికంటె భిన్నముగా ఉండటానికి అవకాశమే లేదు.

జగత్తు మాయామయం. గు అక్షరం వలన ఈ భావాన్ని గ్రహించవలసి ఉంటుంది. రుకారము పరబ్రహ్మ పదార్థము. పరబ్రహ్మత్వ మను భావమైనపుడు మాయా బంధనమునుండి విడుదల సంభవించును.

గురుమూర్తి అనుగ్రహం వలన మంత్రోపదేశ సాధన శక్తులను పొందవచ్చును. ఇవి అన్నీ ఒక్క గురువు వలన లభిస్తాయి. గురుప్రదత్తమైన మంత్ర

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సాధన సంకల్పం గురుశక్తికి వాహనం వంటిది. దానిని పరమ గురువని చెప్పతగును. సూక్ష్మమైన మనుష్య ఆత్మ పరాపర గురువు వంటిది. జగత్తున నానాత్వ భావ ముండుట వలన ఆత్మ అంటే జీవాత్మ అని గ్రహించాలి.

అనేకత్వభావం సమసిపోయినప్పుడు ఆత్మ బ్రహ్మమే. అది పరమేష్ఠి గురువు వంటిది. ఇచ్చట ఆకార గురు శిష్యభావం కూడా లుప్తమై సర్వత్ర ఏకత్వమే నిలుస్తుంది. గురుతత్వం యొక్క వాస్తవిక స్వరూపాన్ని గురించి సాధన చేయుటే శ్రేయస్కరం.

ఈ కారణంచేత - ఓ అబోధ మానసమా! నీవు గురుశక్తిని తెలిసికొని ఈశ్వరుడే గురువని తెలిసి ఆయన చరణాబ్జాలను శరణు పొందు. అట్లా చేస్తే భవబంధ ముక్తి లభించి జన్మ జరామృత్యు చక్రంనుండి తప్పించుకోవచ్చును.

గురువు ఆవశ్యకత :- గురుతత్త్వము ఈశ్వర తత్త్వమేనని వివరణ గమనించినాము. బహు శాస్త్రములు, సాధుజనులు ఈ భావాన్ని సమర్థిస్తున్నారు. ఏ ఈశ్వరశక్తి జ్ఞానప్రదాన సామర్థ్యము కలిగి ఉండి జగత్కళ్యాణము చేయగలదో - అదే గురుతత్త్వమన్న మాట. ఈశ్వర శక్తి గురు శరీరమునందు ప్రవేశించి గురు కార్యమును చేస్తున్నది. శిష్యులలో ఆధ్యాత్మిక వృద్ధిని చేసే కార్యభారాన్ని వహిస్తున్నది. శిష్యుడు గురుపునకు సేవ పూజ చేస్తున్నప్పుడు - అతడు వాస్తవంగా గురు శరీరానికి కాదు సేవాపూజలు చేస్తున్నది. గురువునందు ప్రకటితమగుతున్న ఈశ్వరునికి సేవాపూజలు చేస్తున్నా డనవలెను. ఈశ్వరుడు గురు శరీరముద్వారా జ్ఞాన ప్రదానం చేస్తూ కల్యాణప్రదమైన మార్గాన్ని చూపిస్తాడు. ఈ సందర్భంలో ఒక ప్రశ్న రావచ్చు. గురువును పూజించడమంటే ఆయన హృదయంలో ఉన్న ఈశ్వరుణ్ణి పూజించడమే అయితే - ఏకంగా ఈశ్వరుణ్ణే పూజించవచ్చును కదా! మళ్ళి మధ్యలో ఈ గురువంటూ దేనికి? భగవంతునికి భక్తునికి మధ్యలో యీ గురువును తీసుకొచ్చి ఎందుకు ఉంచాలి. సాధకుని అంతస్సులో ఇదివరకే ఉన్న ఈశ్వరుని త్రోసివేసి గురు శరీరంలో ఉండే ఈశ్వరునితో సంబంధము స్థాపించుకోవడానికి ఆవశ్యకత ఏముంది!

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈ ప్రశ్నలు పుట్టడానికి కారణమేమంటే గురుతత్వాన్ని ఈశ్వర తత్వానికి భిన్నంగా ఊహించుకోవడమే. రెండు తత్వాలు ఒక్కటే. కేవలం విషయం సులభ సాధ్యం చేసుకోవడానికిగాను ఈశ్వరుని జ్ఞానదాయక స్వరూపమును, దాని కార్యములను గురువుగా చెప్పడం జరిగింది - యోగదర్శనం (పాతంజలము) లో ఈశ్వరుణ్ణి గురువే అని చెప్పడం మనం గమనించాము. అభిన్నత స్పష్టంగా నిరూపింపబడింది. అందుచేత భగవంతునికి సాధకునికి మధ్య గురువును తీసుకు రావడమన్న సమస్య లేనేలేదు. ఉద్భవించనే ఉద్భవించదు! భిన్నభిన్న స్వభావము లున్నవారి కోసం మన మహర్షులు భిన్నభిన్న విధాలైన ఉపాసనలను సాధనక్రమాలను చెప్పారు. కాని అన్నిటి వెనుక ఒకే బ్రహ్మమన్నారు.

(సశేషము)

ఈషణత్రయము

[గత సంచిక తరువాయి]

ఈషణత్రయమందు మూడవది పుత్రైషణ. పుత్రునిపట్ల గల వ్యామోహమే అది. పుత్రుడనగా సంతానము. పుత్రులు తల్లిదండ్రులకు అనేక విధములుగా దుఃఖమును కలిగింతురు. పుత్రులు పుట్టకుండానే దుఃఖకారకులగుచున్నారు. సంతానము లేనివారు సంతాన లబ్ధికై అనేకములైన వ్రతములు, జపములు, యాగములు, ఆశ్వత్థ ప్రదక్షిణములు, దేవతా ప్రతిష్ఠలు, సప్తసాగర తీర్థ యాత్రలు చేయుచున్నారు. భూత వైద్యము, గ్రహశాంతులు చేయించుకొనుచున్నారు. ఔషధములను సేవించుచున్నారు. ఈ విధముగ విశేషముగా ధనమును వ్యయమొనర్చి, ప్రయాసను అనుభవించి వెతల కుందుచున్నారు. ఇన్ని వ్యయ ప్రయాసల అనంతరము కూడ పుత్రులు కలుగని యెడల మరింత దుఃఖము కలుగుచున్నది. ఆందువలన పుట్టని పుత్రుడు కూడ దుఃఖమునే కలిగించును అని చెప్పబడినది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పుత్రుడు కలిగిన తరువాత అనుభవించు దుఃఖము కూడ అపరిమితమైనదే. భార్య గర్భవతియైన అనంతరము గర్భపాతము సంభవించిన దుఃఖము తప్పదు. ప్రసవవేదనము దుఃఖమునకు కారణమే. ఆ దుఃఖమును భరించలేక ఏర్పడు తాత్కాలిక వైరాగ్యమునే ప్రసూతి వైరాగ్యమనుచున్నాము కదా! జన్మించిన తరువాత పుత్రునికి కలుగు అనేకానేక దోషములు దుఃఖహేతువులగుచున్నవి. గ్రహముల గతులవలన రోగములవలన పుత్రుడు బాధలకు గుంగుచున్నాడే యనేడి దుఃఖము వెన్నంటి వేటాడును. పురిటి దోషము పక్షి దోషము, దృష్టి దోషము కుమారునికి కలుగునేమో యని భయము లేదా కలిగెనవి భయము భయమువలన దుఃఖము, కలుగును. రోగములవలన పుత్రుడు శ్రమకు గురగు చున్నాడని బాధ, పుత్రుని శ్రమ నివారణకై ధనవ్యయము, ప్రయాస తప్పుట లేదని బాధ.

పుత్రుడు కొంచెము పెద్దవాడైన తరువాత విద్యాగంధము అంటలేదనే బాధ. విద్య నార్జించినా, ఉద్యోగము లభించలేదనే బాధ, ఆ తదుపరి వివాహము గురించి అవేదన. పుత్రుడు దుశ్శీలుడైన అదొక బాధ, సచ్ఛీలుడైనను దరిద్రు డైన దుఃఖము, ధనము సంపాదించుచున్ననూ ఆయుస్సులేని వాడైన మరియొక బాధ మొత్తము మీద పుత్రునివలన అంతయూ దుఃఖమే అనిపించుచున్నది. కవిరాజ మనోరంజనకర్త అందువలననే "పుత్రులు శత్రులుగాక మిత్రులే" అని ప్రశ్నించాడు.

ఆయితే 'ఆపుత్రస్యగతిర్నాస్తి' అను వాక్యము మనలో సందేహమును కలిగించవచ్చును పురుష-జీవరూప దుఃఖమునుండి తరింపజేయు శుద్ధాత్మ తత్త్వ జ్ఞానమే ఈ వాక్యమునందలి పుత్రః అనుపదమునకు అర్థము. అపుత్రుడకు అనగా తత్త్వజ్ఞాన హీనునకు మోక్షము లభించదని మనము గ్రహించవలెను.

ధనము, దారా, పుత్రాదులు దుఃఖమునకు కారకములగుచున్నవి. మోహ తాపములకు కారణములు. అహంకార మమకారములకు మూలకములైన ఈ విష యములు శరీరముతో సంబంధమునకే పుత్ర [illegible] వంటివే. ఈ విష

Sri Vidyabharati Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యముండు మనుకారము లేనివానికే ఆత్మతత్త్వ జ్ఞానము లభించును, ప్రపంచములో మన మెదుర్కొను విపత్తులు విపత్తులుకావు. సంపద సంపద కూడ కాదు జగత్తే మిథ్య కదా!

యథావ్యాళగళస్థోఽపిభేకోదంశాన పేక్షతే
తథా కాలాహినాగ్రస్తో లోకోభోగాన శాశ్వతాన్॥

[సర్పము నోట చిక్కిన కప్ప తన ఆయుస్సు ముగియుచున్నదని గ్రహించక మక్షికా భక్షణమునకు ఉద్యమించునట్లు లోకులు కూడ కాల సర్పమునోట చిక్కిన వారైనను, అశాశ్వతములైన ప్రాపంచిక విషయ భోగముల నాశించుచున్నారు.]

సకల వేదశాస్త్ర పారంగతుడైనను, ప్రాపంచిక విషయ వ్యామోహము నుండి విముక్తిని పొందని ఎడల మోక్షమును పొందనేరడు. అందువలన ఈషణా విముక్తుడై భక్తిశ్రద్ధలతో ఆత్మతత్త్వ జ్ఞాన సముపార్జనము చేయవలెను.

శృంగేరి వార్తలు

శ్రీ జగద్గురువుల చాతుర్మాస్య సంకల్పము

ఈ విభవనామ సంవత్సర చాతుర్మాస్య వ్రత సంకల్పమును శ్రీ శృంగేరి జగద్గురువులు అనంత శ్రీ విభూషిత శ్రీమదభినవ విద్యాతీర్థ మహాస్వామివారు, శిష్యస్వాములైన శ్రీ జగద్గురు భారతితీర్థస్వామి వారితో కలసి శృంగేరిలో తుంగాతటము నందున్న నృసింహ తపోవనమున ఆషాఢ శు పౌర్ణమి శుక్ర వారము (28-7-88) నాడు కావించిరి.

శిష్యజనులు దేశమునందన్ని ప్రాంతముల నుండి అశేషముగా వచ్చి శ్రీ జగద్గురువుల దీక్షాసంకల్పమును, పాదపూజాదికార్యక్రమములను తిలకించి, శ్రీ చర

Sri Vidyabharathi Book Centre, Shimoga

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఱుల నుండి పూజాప్రసాదమును అనుగ్రహింపబడి కృతజ్ఞతా ప్రణామములు చేసిరి.

యథాపూర్వముగా, మైసూరు మహారాజ కుటుంబమువారి తరఫున, గ్వాలియరు మహారాజ కుటుంబము వారి తరఫున, ఇండోరు మహారాజ కుటుంబము వారి తరఫున, మరికొందరు ప్రముఖుల తరఫున చాతుర్మాస్య సంకల్ప సమయమున గురుపాదుకలకు కానికలు సమర్పింపబడినవి.

ఉత్సవాగతులైన జనులకు, పరిసరగ్రామ జనులకు, పౌరులకు, సంతర్పణ జరిగినది.

చాతుర్మాస్యదీక్షా స్వీకారమునకు ముందు శ్రీ జగద్గురువులు శ్రీ శారదాదేవి ఆలయమునకు, శ్రీ భవాని మలహానికరేశ్వర ఆలయమునకు, శ్రీ శంకర భగవత్పాదుల ఆలయమునకు, ఇతర ఆలయములకు వెళ్లి దర్శనములు చేసి ప్రత్యేక మంగళహారతులతో సేవించిరి.

ఆంధ్రదేశమున విజయవాడ, గుంటూరు పట్టణముల నుండి, ఇతర ప్రాంతముల నుండి తెలుగువారు అధిక సంఖ్యలో శ్రీ జగద్గురువుల చాతుర్మాస్య సంకల్పమునకు వచ్చిరి.

శ్రీ జగద్గురువుల గంగాపూజ

కర్కాటక సంక్రాంతినాడు శ్రీ జగద్గురు భారతితీర్థస్వామి సన్నిధానము వారు తుంగానదిలో గంగాపూజ యథా శాస్త్రీయముగ కావించిరి. ఆ మరునాడు తుంగానది వరదలతో విజృంభించినది.

శ్రీ శంకరజ్యోతి

శ్రీ శంకర భగవత్పాదులు జన్మించి పన్నెండు వందల సంవత్సరములు అయిన సందర్భముగా జరుగుచున్న వార్షికోత్సవము సందర్భముగా శ్రీ శంకర భగవత్పాద భక్త బృందమువారు శ్రీ శంకరజ్యోతిని భారతదేశము నందన్ని ప్రాంతములందు భారత [illegible]

Sri Vidyaranya Bharati Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈ శంకర దివ్యజ్యోతి భాద్రపద శుద్ధ చతుర్థి (గణేశ చతుర్థి) నాడు శ్రీ భగవత్పాదుల జన్మస్థలమైన కాలటి నుండి బయలుదేరి కేరళ కర్ణాటక తమిళ ఆంధ్ర ప్రాంతములలో సంచరించి- పుష్యమాసమున ప్రయాగ క్షేత్రమున జరుగు కుంభమేళా ఉత్సవ సమయమునం దచ్చటకు విజయముచేసి పిమ్మట భారత రాజధాని పట్టణము మీదుగా 1989 శంకర జయంతి ఉత్సవ ప్రాంతమున హిమాలయములలో కేదారనాథ సమీపమున (శ్రీ శంకర భగవత్పాదులు ప్రవేశించిన) దత్తాత్రేయ గుహను చేరగలదని, యాత్రా నిర్వాహకులు చెప్పుచున్నారు.

ఈ జ్యోతి సంచార యాత్రకు, శ్రీగురు వాయూరు శ్రీకృష్ణ మందిర ప్రధాన అర్చకులు (నంబూద్రి) నాయకత్వము వహించుచున్నారు. ఆయనతో పాటు దాదాపు 50 మంది జనము అనుగమించుచున్నారు.

శ్రీ భగవత్పాదుల చిత్రము, అఖండజ్యోతి, శ్రీ శృంగేరి జగద్గురువుల పటములు- సుందరముగా- దేవాలయమువలె అలంకరింపబడిన మోటారు లారీలో ఉంచబడి- ముందువెనుకలు- మోటారు వాహనములు పరివార వాహనములుగా- రక్షక వాహనములుగా- తగిన సిబ్బందితో వెంట ఉండగా- శ్రీ శంకరజ్యోతి యాత్ర బయలుదేరును. ఒక మజిలీనుండి మరియొక మజిలీకి ప్రయాణము పగటి పూటనే జరుగును. సాయంత్రము ఆరుగంటల వేళకు మజిలీ చేరుట- అచ్చట ఆర్చన- ప్రాంతీయ భాషలో శ్రీ శంకర భగవత్పాద సందేశమును వివరించు ఉపన్యాసము- ప్రసాద వినియోగము- శంకరనామ సంకీర్తనము జరుగును.

ఈ యాత్రా వివరములు, మజిలీలు జరుగు స్థలముల వివరములు మొదలైనవి దినపత్రికలలో ప్రకటన మూలమున తెలువడును. దీని వివరములు తెలిసికొన ఉత్సాహము కలవారు, యాత్రలో పాల్గొనదలచినవారు, ఈ యాత్రా నిర్వహణ వ్యయమునందు కొంత భరింపదలచినవారు- "శ్రీ శృంగేరి మఠ ఏజంటు, శ్రీశంకర భగవత్పాద దేవస్థానము, కాలడి, కేరళ"కు వ్రాసి తెలుసుకొనవచ్చును. (ఉత్తరములు ఆంగ్లమున వ్రాయవలెను.)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చాతుర్మాస్య దీక్షానమయమున ప్రత్యేక భిక్షలు :

ఉపనిషత్తులందు బ్రహ్మనిష్ఠుడైన యతిని పూజించుటవలన సకలాభీష్టములు నెరవేరునని చెప్పబడుట చేత - ఆ పూజ చాతుర్మాస్య దీక్షాకాలము నందధిక ప్రాశస్త్యము కలిగి యుండుటచేత శిష్యజనులు పాదపూజా - భిక్షావందనములు చేయుటకై మిక్కిలి భక్తియుక్తులై ఆరుదెంచుచున్నారు.

ఏకాదశి, గోకులాష్టమి, వామన జయంతులనాడు భిక్షావందనము చేయరు. సెప్టెంబరు నెలయందు 15 వ తేదీనుండి శ్రీ గణపతి వాక్యార్థ సదస్సు శ్రీ జగద్గురువుల అధ్యక్షతన నరసింహ వనమందు ప్రారంభమగును. దేశములోని వివిన్న ప్రాంతముల నుండి వచ్చిన పలుశాస్త్ర పండితులు ఆ సదస్సులో పాల్గొందురు సెప్టెంబరు 25 వ తేదీనాడు చాతుర్మాస్య దీక్షా విరమణము.

శమదమాదులు

బ్రహ్మవిద్యను పొందగోరువారు తాము ఆ విద్యను పొందుటకు ప్రయత్నము చేయవలెను. అందులకై అధికారమును సంపాదించు కొనవలెను. అటువంటి అధికారము సాధన చతుష్టయము వలన లభించునని చెప్పబడుచున్నది. ఆదిశంకరులు

వివేకినో విరక్తస్య శమాది గుణశాలినః
ముముక్షోరేవ హి బ్రహ్మజిజ్ఞాసా యోగ్యతా మతా.

[వివేకము కలవాడును, వైరాగ్యవంతుడును, శమాది గుణములతో ఒప్పువాడును మోక్షేచ్ఛ కలవాడును అగు పురుషునకు మాత్రమే బ్రహ్మజిజ్ఞాస చేయు అధికారము చెప్పబడినది) అని వివేకచూడామణిలో ప్రాసిన విషయము తెలిసినదే. ఈ శ్లోకము తరువాత వెంటనే ప్రాసిన శ్లోకము

సాధనాన్యత్ర చత్వారి కథితాని మనీషిభిః
యేషు సత్స్వేవసన్నిష్ఠా యదభావే న సిద్ధ్యతి

(ఈ విషయమున నాలుగు సాధనములు పండితులచేత చెప్పబడినవి. వాని వలన సత్ అగు బ్రహ్మయందు స్థిరత్వము సిద్ధించును. అవి లేని యెడ సిద్ధింపదు.)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆ నాలుగు సాధనములనే వేదాంత పరిభాషలో సాధన చతుష్టయము అని పిలవటం పరిపాటి. సాధన చతుష్టయ సంపన్నత్వము సిద్ధించిననే స్వాత్మ జ్ఞాన నిష్ఠ సిద్ధించును. నిత్యానిత్య వస్తు వివేకము, ఇహాముత్ర ఫలభోగ విరాగము, శమాది షట్కసంపత్తి, ముముక్షుత్వము అను నాలుగును సాధన చతుష్టయము.

శమాదిషట్క సంపత్తి అనగా శమము, దమము, ఉపరతి, తితిక్ష సమాధానము, శ్రద్ధ అను ఆరు గుణముల సంపద. శమము వివేకచూడామణికో యిట్లు చెప్పబడినది :

విరజ్య విషయ వ్రాతాత్ దోషదృష్ట్యా ముహుర్ముహుః
స్వలక్ష్యే నియతావస్థా మనసః శమ ఉచ్యతే

(మాటిమాటికి దోషములను చూచుటచే విషయముల సముదాయము నుండి వైరాగ్యమును పొంది మనస్సు తన లక్ష్యమునందు స్థిరముగ నిలిచిన స్థితిని శమము అని చెప్పదురు) విషయములందు దోషములు గలవని ఒక్కసారికాదు మాటిమాటికి పరిశీలించి గ్రహించి, దోషములపట్ల విరక్తితో విషయములందు వైరస్యమును పొంది, విషయముల ఎడల విముఖతను పెంచుకొని, శాస్త్రపఠనము, ఆచార్యుని ఉపదేశము, వేదాంత శ్రవణము అభ్యాసము ద్వారా పారమార్థిక విషయముందు నియమితమైన అంతఃకరణావస్థానము శమము. అనగా అంతరింద్రియ నిగ్రహము.

ఉభయ విధములగు జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను భోగ్య విషయముల నుండి మరల్చి తమ తమ స్థానములలో స్థాపనము చేయుటను దమము అని చెప్పుచున్నారు. అంతరింద్రియ నిగ్రహ స్థైర్యముచేత బాహ్యేంద్రియములు- జ్ఞానకర్మేంద్రియములు - ప్రాపంచిక విషయములనుండి మరలి, వాని వాని స్థానముల స్థిరముగా నుండుట దమము. అనగా బాహ్యేంద్రియ నిగ్రహము.

మనోవృత్తి బాహ్యవస్తువుల విషయమున ప్రసరింపకపోవుటయే ఉత్తమమైన ఉపరతి. శమ దమాదులను అభ్యసించుటవలన, బాహ్యాంతరేంద్రియములు ప్రాపంచిక విషయముల నుండి మఱలి బ్రహ్మమునందే స్థైర్యమును పొందియుండుట ఉత్తమమైన ఉపరతి. ప్రాపంచిక బాహ్యాంతరః కరణవృత్తుల

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యొక్క- పునరుత్పత్త్యభావమే ఉపరతి లక్షణం. సుషుప్తియందువలె సర్వదా ప్రపంచ విస్మృతి.

ముందు చెప్పిన శమ, దమ, ఉపరతియను సాధనత్రయమును అభ్యసించుట వలన చంచలగాని. విలపించుటగాని లేకుండగ, సర్వదుఃఖముల సహించుట, పరాపరాధముల క్షమించుట తితిక్ష అందురు.

ప్రాపంచిక విషయములందు పరాఙ్ముఖత, శుద్ధబ్రహ్మమునందు బుద్ధిని నిలుపుట సమాధానము అందురు. సమాధివంటి స్థితి. చిత్తముయొక్క ఏకాగ్రత. అయితే చిత్తము విషయముపట్ల అంగీకారమును అనువర్తనమును ప్రదర్శించిన అది సమాధారము కాజాలదు.

వేదాంతశాస్త్రమునందు, గురువాక్యమునందు సత్యము ఆనెడి బుద్ధితో నిర్ణయించుట శ్రద్ధ యందురు. శ్రద్ధచేతనే ఆత్మతత్త్వ మవగతమగును. ఎటువంటి సందేహములు లేకుండా శాస్త్రములు, గురువుగారు చెప్పిన విషయములను అనుసరించు మనోవృత్తిని శ్రద్ధ అనవచ్చును. ప్రయత్నమునకు కారణమైన ఫలితమును సాధించువఱకు తొలగని అతిశయమైన అభినివేశము శ్రద్ధ.

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేన్ద్రియః
జ్ఞానం లబ్ధ్వా పరాంశాంతి మచిరేణాధిగచ్ఛతి

[(గురుశాస్త్ర వాక్యములందు) శ్రద్ధ గలవాడును. (ఆధ్యాత్మిక సాధనలందు) తదేక నిష్ఠతో గూడినవాడును ఇంద్రియములను జయించినవాడును అయిన మనుజుడు జ్ఞానమును పొందుచున్నాడు. అట్లు జ్ఞానమును పొంది పరమశాంతిని శీఘ్రముగా బడయగలుగుచున్నాడు] అని శ్రీకృష్ణభగవానుడు చెప్పెను గదా! శ్రుతివాక్యము, సద్గురూపదేశము సత్యమే యనెడి అప్రతిహత విశ్వాసము శ్రద్ధ. "ఆస్తీత్యేవోప లబ్ధవ్యః" అని శ్రుతివాక్యము. బ్రహ్మము సద్రూపమని నిశ్చలమైన శ్రద్ధవలన మాత్రమే పొందవచ్చును ఆనెడి విషయమందు శ్రద్ధ కావలయును. మోక్షేచ్ఛ కలవానికి శ్రద్ధ అవసరము. బహిరంతరేంద్రియ నిగ్రహము కూడ శ్రద్ధతోపాటు అవసరమే. బహిఃప్రవృత్తి శూన్యమైనవాడు తత్త్వజ్ఞానము లభించును. సంయతేంద్రియత్వముచేత సంరక్షితము అగును. అంతరా, బాహ్యేంద్రియ వృత్తిని బ్రహ్మాకారముచేసినప్పుడే ఆత్మసిద్ధాత్మ తత్త్వాపరోక్ష

Sri Vishakha Tattva Bodhini Centre, Bangalore

CC-O. In Public Domain. Digitized by eGangotri

జ్ఞానము లభించుచున్నది. సంశయభావన, అసంభావన, విపరీతభావన అనెడి ప్రతిబంధకము లుండవు. నిరతిశయ సుఖాత్మకమగు పరమశాంతి లభించును.

"శ్రద్ధావిహీనస్య తు ప్రవృత్తిః, ప్రవృత్తి శూన్యస్య న సాధ్వసిద్ధిః। అశ్రద్ధయై వాభిహతాశ్చసర్వే మజ్జంతి సంసార మహాసముద్రే" శ్రద్ధాహీనునకు ప్రయత్నమే ఉండదు. ప్రయత్నహీనులకు సాధ్యమగునది కూడ సిద్ధింపదు. అశ్రద్ధచేతనే శ్రద్ధ లేనివారయ్యే సర్వులు సంసారమహా సముద్రమునందు మునుగుచున్నారు.

వేదమునందు చెప్పబడిన స్వధర్మ కర్మానుష్ఠానమునందు, సద్గురూప దేశమునందు ఆత్మ తత్త్వజ్ఞానమునందు, తద్వారా లభించు మోక్షమునందు విశ్వాసములేని వాడు అశ్రద్ధానుడు- శ్రద్ధారహితుడు. సంశయాత్ముడు శాస్త్రములను అధ్యయనము చేసినను ఫలమును పొందలేడు. సంశయమే అశ్రద్ధకు కారణము. ప్రాపంచిక విషయసుఖము కూడ సంశయాత్మునికి దక్కదు.

పంచాంగ విశేషములు

శ్రీమఠ పంచాంగము ననుసరించి

విభవనామ సంవత్సర శ్రావణ బ॥ పంచమి (1-9-1988) నుండి ఆశ్వీయుజ శు॥ పంచమి (15-10-1988) వరకు.

సెప్టెంబరు 1 నుండి 15 వరకు గల విశేషములు గతనెల సంచికయందున్నవి.

16-9-88 శుక్రవారము భాద్రపద శు॥ పంచమి ఋషి పంచమి, కన్యా సంక్రాంతి.

17-9-88 శనివారము భాద్రపద శు॥ షష్ఠి, షడశీతి పుణ్యకాలం, సూర్యషష్ఠి, పాపహర గౌరీవ్రతం.

18-9-88 ఆదివారము భాద్రపద శు॥ సప్తమి ఆముక్తాభరణ సప్తమి.

19-9-88 సోమవారము భాద్రపద శు॥ అష్టమి దూర్వాష్టమి.

20-9-88 మంగళవారము భాద్రపద శు॥ నవమి కేదార నవమి నందానవమి శ్రీ శృంగేరి కేదార నవమి ఉత్సవం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

21-9-88 బుధవారము భాద్రపద శు॥ దశమి గజలక్ష్మీ వ్రతము లక్ష్మీనారాయణ ఆలభ్యయోగం.

22-9-88 గురువారము భాద్రపద శు॥ ఏకాదశి పరివర్తనైకాదశీ వామనజయంతి శక్రధ్వజోత్థాపన విష్ణుపంఖలాయోగము క్షీరవ్రతారంభం శ్రీ శృంగేరిలో వామనజయంతి ఉత్సవం.

24-9-88 శనివారము భాద్రపద శు చతుర్దశి అనంత పద్మనాభ చతుర్దశీ, శ్రీ శృంగేరిలో అనంత పద్మనాభ వ్రతం.

25-9-88 ఆదివారం భాద్రపద పౌర్ణమీ ఉమామహేశ్వర వ్రతం, సావిత్రీ వ్రతం, చాతుర్మాస్య వ్రతదీక్షా విసర్జనం, శ్రీ శృంగేరిలో ఉమామహేశ్వర వ్రతము.

26-9-88 సోమవారము భాద్రపద బ. పాడ్యమి మహాలయ పక్షారంభం.

27-9-88 మంగళవారము భాద్రపద బ. విదియ గజగౌరీవ్రతం.

28-9-88 బుధవారము భాద్రవద బ. తదియ వజ్రలి వ్రతం, బృహత్యుమా వ్రతం, ఉండ్రాళ్ల తదియ.

అక్టోబరు నెల

1-10-1988 శనివారము భాద్రపద బ. షష్ఠి వ్యతీపాన్మహాలయం షడశీతి ముఖం.

3-10-1988 సోమవారము భాద్రపద బ. అష్టమి, మధ్యాష్టమి, రుద్రాష్టమి, సూర్యసావర్ణిక మన్వాది.

4-10-1988 మంగళవారము భాద్రపద బ. నవమి దుర్గోత్థాపనం, అహిర్బుధ్న్యమి హరశంకర ఆలభ్యయోగం,

6-10-1988 గురువారము భాద్రపద బ. ఏకాదశి సర్వేషాం జయా ఏకాదశీ.

8-10-1988 శనివారము భాద్రపద బ. త్రయోదశి శనిత్రయోదశి.

9-10-1988 ఆదివారము భాద్రపద బ. చతుర్దశి శస్త్రహతాదీనాం మహాలయః ఈరోజు మొదలు మూడు రోజులు శ్రీ శృంగేరి జగద్గురు చంద్ర శేఖర భారతీ మహాస్వామి సన్యాసదీక్షా స్వీకారం.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

10-10-88 సోమవారము భాద్రపద అమావాస్య. మహాలయామావాస్యా, ఆఘూసోమవార వ్రతము, పద్మకయోగం షీరాన్న భోజనం, శ్రీ శృంగేరి శారదాంబా మహాభిషేకం.

11-10-88 మంగళవారము ఆశ్వయుజ శు. పాడ్యమి శరన్నవరాత్ర ప్రారంభం, కలశస్థాపన దౌహిత్రకృత మహాలయం ఈరోజు మొదలు 15 రోజులు శ్రీ శృంగేరిలో శ్రీ శారదాంబా విశేషమహోత్సవములు శరన్నవరాత్రోత్సవములు.

13-10-88 గురువారము ఆశ్వయుజ శు తదియ స్తన్యవృద్ధి గౌరీవ్రతం.

15-10-88 శనివారము ఆశ్వయుజ శు. పంచమి ఉపాంగ లలితావ్రతము.

Soundaryalahari, (2 Cassettes)

and

Lalitha Sahasranama Stothram

(one cassette)

Music Rendered By

Smt. C. Sundaramma

Available At :

Sri Sankar Mutt,
Nallakunta; Hyderabad

and

H. No. 3-6-462/1, Street No. 5
Himayatnagar, Hyderabad
Contact Phones : 67964 or 67783

Printed and Published by M. V. Seshagiri, at Sringeri Sankara Mutt, University Road Nallakunta Hyderabad - 500 044,
Printed at Sri Lakshmi Venkateswara Power Press Himayatnagar Hyderabad : Editor T, Harihara Sarma
Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O, In Public Domain. Digitized by eGangotri

శ్రీ జగద్గురువుల చాతుర్మాస్య వ్రతము

అభ్యుదయ నిఃశ్రేయములను పొందుటకై బ్రహ్మనిష్ఠుడైన యతిని పూజింప వలెను. పరబ్రహ్మ నుపాసించిన పొందగలుగు వన్నియు పరబ్రహ్మనిష్ఠుడైన యతిని పూజించుట వలన లభింపగలవు. అందువలననే "తస్మాచ్ఛ్రద్ధా య్యర్చయే ద్భూతికామః" అని వ్రతివాక్యము చెప్పుచున్నది.

మూడు లోకములందు పూజ్యుడగు యతిని చాతుర్మాస్యమునందు పూజించుట ప్రశస్తము. ఆ యతి శ్రీశంకర భగవత్పాద స్థాపిత చతురామ్నాయ పీఠములందు ఆదిపీఠమై, అవిచ్ఛిన్న గురు పరంపరా విద్యమానమై 'తస్యాయజురేవశిరః' అన్న శ్రుతి ప్రమాణముచేత యజుర్వేదీయ సంజ్ఞిక దక్షిణామ్నాయ శృంగేరీ శారదాపీఠమును తేజోధరితము చేయుచున్న యతిసార్వభౌముడైనచో నలితము సంగతి చెప్పనలవికాదు.

శ్రీ శృంగేరి జగద్గురు మహాసన్నిధానమువారు, తమ శిష్యులైన శ్రీ జగద్గురు సన్నిధానమువారిచే సేవింపబడుచు విభవనామ సంవత్సర చాతుర్మాస్య వ్రతమును శృంగపురము (శృంగేరి) నందు ఆషాఢ పౌర్ణమి శుక్రవారము (29, జులై 1988) నాడు ప్రారంభించిరి. చాతుర్మాస్య వ్రతదీక్షా విసర్జనము భాద్రపద పౌర్ణమి ఆదివారము (25, సెప్టెంబరు 1988) నాడు జరుగును.

ప్రతి సంవత్సరము వలెనే- ఈ సంవత్సరము కూడ శ్రీ శంకరకృప పాత్రకుల తరపున శ్రీ శృంగేరీ జగద్గురువులకు భాద్రపద పౌర్ణమినాడు పాద పూజాదులు నిర్వహించబడును. పాత్రకులు తమ తమ విరాళములను (రు. 10/- లకు తక్కువ కాకుండా) ప్రకాశకుని చిరునామాకు పంపవలసినదిగా కోరుచున్నాము.

యమ్. శేషగిరి
శ్రీశంకరకృపా ప్రకాశకులు
1-8-1180/19/1/8,
మ్యానల్లకుంట, హైదరాబాదు-44

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Regd. No. 17726/59 H/HSE 488 SRI SANKARA KRUPA.

SEPTEMBER 1988

To

.....

.....

.....

.....

ఈ సంచికలో

శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచిత సౌందర్యలహరి	1
శ్రీ జగద్గురు అభినవ విద్యాతీర్థ మహాస్వామి చరణుల ఉపనేత్రము	2
శ్రీ జగద్గురు భారతీతీర్థస్వామి చరణుల ఉపదేశము	5
ప్రస్తావన	6
శంకర విజయప్రశ్నము	8
వేద చూడామణి	11
ముందుకు పనిష్ట్వింవరణము	15
మనము - మన మతము	18
కృష్ణజ్ఞాత్రయము	22
శృంగేరి వార్తలు	24
కమరమాటలు	27
పండాంగ విశేషములు	30

If undelivered please return to :
Shri M. V. SESHAGIRI
Publisher : Sri Sankara Krupa
H No. 2-2-1130/19/1/3. New Nallakunta, Hyderabad-44.

Sri Vidyabharathi Book Centre, Sringeri